# పంట వంగడాల పరిరక్షణ మరియు రైతు హక్కుల చట్టం-2001




## ICAR - NIRCA - కృషి విజ్ఞాన కేంద్రం

OV రోడ్, కందుకూరు
SPSR నెల్లూరు జిల్లా - 523101, ఆంధ్రప్రదేశ్

ఫోన్ నెం: 08598295544
ctrikvk.kandukur@icar.gov.in

# పంట వంగడాల పరిరక్షణ మరియు రైతు హక్కుల చట్టం – 2001

భారత దేశం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత దేశం, సుమారు 70 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్నారు. దేశంలో భిన్న జాతులు, సంస్కృతులు, భాషలు, వాతావరణ పరిస్థితులతో పాటుగా, విభిన్నమైన ఆహారపు అలవాట్లు, ఆయా ఆహారపు అలవాట్లకు అనుగుణంగా వివిధ రకాల పంటలు పండించటం ఈ ఉపఖండంలో వేదకాలం నుండి ప్రజలకు అలవాటుగా ఉంది. హరిత విప్లవానికి మునుపే మన దేశంలో ఎన్నో రకాల పంటలు, పంటల రకాలు సాగులో ఉండి, దేశంలో ప్రజలందరి అవసరం మేర దిగుబడులుండేవి. వైద్యరంగంలో 20వ శతాబ్దంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా దేశ జనాభా పెరిగి పోవడం, స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో ఏర్పడిన ప్రకృతి వైపరిత్యాల కారణంగా ఏర్పడిన ఆహారకొరత తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు హరిత విప్లవానికి అనివార్యంగా నాంది పలకటం జరిగింది. హరిత విప్లవం ద్వారా దేశంలో అధిక దిగుబడినిచ్చే పొట్టి వంగడాల స్థానంలో అధిక దిగుబడినిచ్చే రకాలు సాగులో ప్రాచుర్యం పొందాయి. సాగులో ప్రధానంగా హరిత విప్లవానికి అనుగుణమైన సాగునీటి వసతి, ఎరువులు మరియు పురుగు మందుల ఖర్మాగారాలు మొదలైనవి అందుబాటులోకి రావడం, ఎరువుల వాడకానికి తగ్గట్టుగా, దిగుబడులు ఉండటం మూలాన ప్రస్తుతం పూర్తి స్థాయిలో అధిక దిగుబడినిచ్చే వంగడాల సాగును గమనించవచ్చు. హరిత విప్లవం ద్వారా దేశంలో ఆహార స్వయం సంవృద్ధిని సాధించినప్పటికీ, శాస్త్రీయత లేక ఎక్కువ మోతాదులో వాడే ఎరువులకు తోడు పైర్లపై చీడ పీడల సమస్యలు రోజు రోజుకీ పెరిగి వాటి నివారణకు వాడే పురుగు తెగుళ్ళ మందుల మోతాదులు కూడా పెరిగి పర్యావరణ కాలుష్యంతో పాటుగా ఆహారపు గొలుసులో ప్రధాన పాత్ర పోషించే వివిధరకాల జీవరాశుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది.

ప్రస్తుతం అందరి ముందు ఉన్న అతి పెద్ద సవాల్ పురుగు తెగుళ్ళ మందులు లేని వ్యవసాయం. పెరిగిన జనాభాకు ఆహారాన్ని అందించాలంటే తప్పనిసరిగా అధిక దిగుబడినిచ్చే వంగడాలను సాగుచేయాలి. ప్రకృతి వైపరిత్యాలు ముఖ్యంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్ర వర్షాభావ పరిస్థితులు, వరదముంపు, అధిక లవణ సాంద్రతలను తట్టుకుంటూ పురుగులు, తెగుళ్ళను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే తక్కువ కాలపు రకాల సాగు ప్రస్తుతం అనివార్యంగా మారుతుంది. సాంప్రదాయక పైర్లు, వంగడాలలో ప్రస్తుతం మనకు కావల్సిన లక్షణాలను కలిగి జన్యువులను గుర్తించి ప్రజనన పద్ధతుల ద్వారా వాటిని అవసరమైన మేరకు ఉపయోగించే ప్రయత్నం చేయాలి. దీని కోసం దేశంలో హరిత విప్లవానికి పూర్వం సాగులో ఉండి, ప్రస్తుతం వాటిని సాగుచేసే సమూహాలను గుర్తించి వాటికి రక్షణ కల్పించాలి. ఆయా వంగడాలను వినియోగంలోకి తీసుకొని రావడానికి, కొన్ని సందర్భాలలో రైతులు లేదా రైతు సమూహాలు స్వతహాగా తయారు చేసిన వంగడాలకు వాణిజ్యపరమైన ప్రాముఖ్యత ఉన్నప్పుడు వాటిని అంతర్జాతీయ

వాణిజ్యపరమైన హక్కులను కల్పించి వారిహక్కులను సంరక్షించటానికి 2001 సంవత్సరంలో భారత ప్రభుత్వం "పంట వంగడాల పరిరక్షణ మరియు రైతుహక్కుల చట్టం" ప్రవేశపెట్టింది. ఈ చట్టం అమలుచేయడానికి 11 నవంబర్ 2005 న భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రిత్వ ఆధ్వర్యంలో "పంట వంగడాల పరిరక్షణ రైతుహక్కుల ప్రాధికార సంస్థను (పిపివి మరియు ఎఫ్ఆర్ఎ)" స్థాపించింది. ఈ సంస్థ కార్యనిర్వహకునిగా అధ్యక్షుడు మరియు 15 మంది సభ్యులతో పాలక మండలి ఏర్పడింది.

## ముఖ్య ఉద్దేశాలు

- నూతన వంగడాలు తయారుచేసే శాస్త్రవేత్తలు మరియు రైతుల హక్కులకు సమగ్రమైన భద్రత విధానం రూపొందించటం.
- జర్మ్ ప్లాస్మ్ పరిరక్షణ మరియు సంరక్షణలో సహాయ పడిన రైతుల హక్కులకు భద్రత కలిగించి క్రొత్త వంగడాల తయారీలో వినియోగించటం.
- మన దేశ వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి, శాస్త్రవేత్తల హక్కులు పరిరక్షించి, క్రొత్తవంగడాల పరిశోధనలతో ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల పెట్టుబడులు పెంచడానికి తగు చర్యలు తీసుకోవడం.
- దేశంలోని విత్తన అభివృద్ధి సంస్థల పెరుగుదల కొరకు అధిక నాణ్యత గల విత్తనాలు మరియు మొక్కల తయారీకి అనువైన చర్యలు తీసుకోవడం.

## కార్యాచరణ

- క్రొత్త వంగడాల నమోదు ప్రక్రియ (రిజిస్ట్రేషన్)
- క్రొత్త వంగడాలకు డస్ (DUS) పరీక్ష నిర్వహించడం
- వివిధ పంట వంగడాల గుణాలను వర్గీకరించి నమోదు చేయుట, క్రోడీకరించుట
- రైతుల వంగడాలను క్రోడీకరించి నమోదు చేయుట
- పంట వంగడాలను సంరక్షించు రైతులను గుర్తించి తగిన విధంగా ప్రోత్సహించుట
- దేశంలోని నమోదు కాబడిన వివిధ పంటల వంగడాల రిజిష్టర్ తయారు చేయుట
- నేషనల్ జీన్ బ్యాంకు స్థాపించుట. వీరు తమ తరపున ప్రతినిధులను అనుమతి పత్రం కలిగిన వారిని నియమించుకోవచ్చు. తమ హక్కులకు భంగం కలిగిందని భావిస్తే పౌర సంబంధ వ్యాజ్యం ద్వారా న్యాయం పొందవచ్చు.

## పరిశోధకుల హక్కులు

❖ పరిశోధకులు ఈ ప్రాధికార సంస్థలో నమోదు కాబడిన రకాలను వారి పరిశోధనకై వినియోగించుకోవచ్చు. ఇది వేరొక కొత్తరకం వృద్ధి చేయడానికి ప్రాధమిక వనరుగా మాత్రమే వినియోగించాలి.

## రైతు హక్కులు - విత్తనములు

❖ రైతులు తమ విత్తనాలను లేదా ప్రైవేట్ కంపెనీల విత్తనాలనైనా దాచుకొని తిరిగి వాడుకునే వీలు ఈ చట్టము ద్వారా కల్పించబడినది. (సంకరజాతి విత్తనాలను దాచుకొని తిరిగి వాడుకునే వీలు సాంకేతిక పరంగా లేదు).

❖ రైతులు తమ పొలంలో పండించిన ఏ విత్తనాన్నైనా ఇతర రైతులతో మార్చుకోవచ్చు, పంచుకోవచ్చు లేదా అమ్ముకోవచ్చు.

❖ ఇతర రైతులకు విత్తనాలను అమ్ముకునే, పంచుకునే, మార్చుకునే సమయంలో ఇతరుల రకం పేరుగాని, బ్రాండ్ పేరు గాని, సంస్థ పేరుతో ఉన్న సంచులను గాని వాడరాదు. దేశీయ/విదేశీయ విత్తనాభివృద్ధిలో విత్తనం మొలకెత్తే గుణాన్ని అరికట్టే జన్యువుల (టెర్మినేటర్ జీన్) వాడకాన్ని నిషేధించారు.

❖ రక్షణ పొందిన వంగడాలు 3 సంవత్సరాల తర్వాత కూడా రైతుకి అందకపోతే, రైతు హక్కుల ప్రాధికారిక సంస్థకు ఫిర్యాదు చేసుకోవచ్చు. ఆ ఫిర్యాదుని నిర్ధారించుచుకొన్న తర్వాత తప్పవిసరి అనుమతిపత్రం ద్వారా ఆ కొత్త వంగడము మీద ఉన్న గుత్తాధిపత్యాన్ని రద్దు చేసి మరో సంస్థకు బదలాయించి సరియైన ధర మరియు సమయానికి కొత్త వంగడము రైతులకు అందజేసే వీలు ఈ చట్టము కల్పిస్తుంది.

## సాంప్రదాయ వంగడాలు

❖ రైతు సంస్థలు గాని, సామాజిక సంస్థలు గాని, ప్రభుత్వేతర సంస్థలు గాని, రైతు సాంప్రదాయ వంగడాలను మొక్క రకాల పరిరక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ నందు నమోదు చేసుకోవచ్చు.

❖ అలా నమోదు చేసిన రకాలను తామే స్వయంగా పండించి విత్తనముగా అమ్మే హక్కు కేవలం రైతులకు మాత్రమే కల్పించబడినది.

❖ ఈ నమోదులకు సంబంధించి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరము లేదు.

## క్రొత్త వంగడాలు

- ❖ రైతులు కూడా, శాస్త్రవేత్తల వలె కొత్త వంగడాలను రూపొందించి నమోదు చేసుకునే వీలు ఈ చట్టము కల్పించింది. దీనికి సంబంధించి రైతులకు ఎటువంటి విద్యార్హతలు అవసరము లేదు.
- ❖ ఈ నమోదు గుర్తింపు పొందడానికి శాస్త్రవేత్తలు రూపొందించిన వంగడాలకు వర్తించే పరీక్షలు మరియు నియమ నిబంధనలే రైతులకు కూడా వర్తిస్తాయి.

## సమాజ హక్కులు

- ❖ చట్ట ప్రకారం నమోదు కాబడిన రకాల ఉత్పన్నం, వికాసం కొరకు పాలు పంచుకున్న గ్రామం లేదా జన సమూహం కూడా పరిహారం కోరే వీలుంది. భారత దేశంలో ఉండే ఎవరైనా వ్యక్తి, వ్యక్తులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, గ్రామం తరపున, ప్రాంతీయ సమాజం తరపున ఎవ్వరైనా కొత్త రకం వృద్ధిలో పాలు పంచుకుంటే వారు కూడా పరిహారం కోరవచ్చు.

## రాయితీలు / గుర్తింపులు

- ❖ రక్షణ పొందడానికి, వాటికి అవసరమైన పరిస్థితులకు, రక్షణ కాలము అయిపోతే తిరిగి పొందడానికి, లాభాలు పొందుటకు పెట్టుకునే అర్జీలు మొదలగు వాటికి సంబంధించి చెల్లించే రుసములు నుండి రైతులను మినహాయించారు అయినప్పటికీ, వివాదాల సమయంలో వకీలు రుసము మరియు ఇతర ఖర్చులను రైతులే భరించవలసి ఉంటుంది.
- ❖ చట్టాల గురించి తెలియక రైతులు ఏమైనా పొరపాట్లు చేసినట్లైతే, వాటిని అమాయకముగా తెలియక చేసిన తప్పులుగా రైతు నిరూపించుకోగల్గినట్లైతే కోర్టువారు విధించే శిక్ష నుండి రైతును మినహాయించే వీలు చట్టములో పొందుపరచబడినది.
- ❖ పంటల వైవిధ్యతను కాపాడుతూ, సాంప్రదాయ రకాలను వృద్ధిపరుస్తూ, అధిక దిగుబడి, రోగ నిరోధకశక్తి కలిగి వున్న వంగడాలను అందించే రైతుల లేదా రైతు సమూహాలకు గుర్తింపు మరియు సత్కారము పొందే అవకాశము ఉంది. దీని కొరకు జాతీయ జన్యునిధిని ప్రత్యేకముగా ఏర్పాటుచేశారు.

## లాభ పంపకము

- ❖ రైతు లేదా రైతు సముహాల వంగడాలను, కొత్త రకం అభివృద్ధి చేయడానికి ఎవరైనా వాడినట్లుగా నమోదు అర్జీలో వ్యక్తపరిస్తే, ఈ కొత్త రకాలు అమ్మడం ద్వారా వచ్చే లాభంలో వాటా పొందే

హక్కు రైతులకు కల్పించబడింది. కొత్త రకాల నమోదు ఆర్జీలో మూల రకాల వివరాలు ( పేరు, మూలం, తరాలు, లక్షణాలు, సేకరించిన భౌగోళిక వివరాలు) తప్పనిసరిగా పొందుపరచాలి.

- ❖ లాభంలో వాటా వంతును రైతు హక్కుల ప్రాధికార సంస్థ నిర్ధారించిన సొమ్మును జాతీయ జన్యునిధి సంస్థ నియమ నిబంధనలకి అనుగుణంగా పంపిణీ చేస్తుంది.

## నష్ట పరిహారము

- ❖ రైతు హక్కుల ప్రాధికార సంస్థలో నమోదు చేయబడిన వంగడాలు, నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా పండించినప్పటికీ, చెప్పబడిన దిగుబడి ఇవ్వనిచో, నియమ నిబంధనలకు లోబడి నష్ట పరిహారము కోరే వీలు రైతులకు ఈ చట్టం కల్పిస్తుంది. నమోదు చేసుకునేటప్పుడు ఎక్కువ దిగుబడి/లాభాలు చూపించి, తరువాత రైతులకు నష్టాలు కలుగుతున్నట్లైతే అటువంటి కంపెనీలు లాభపడటాన్ని ఈ చట్టము అరికడుతుంది.

## నమోదు చేయుట (రిజిస్ట్రేషన్)

- ❖ ఒక రకాన్ని ప్రాధికార సంస్థలో నమోదు చేయించడానికి పూర్వం దానికి సంబంధించిన ప్రత్యేకత, సారూప్యత మరియు స్థిరత్వపు పరీక్ష (డస్ పరీక్ష) జరిపి వాటి వివరాలు తప్పనిసరిగా పొందుపర్చాలి. నమోదుకు అర్హమైన పంటల వివరాలు, వాటి జాతి, ప్రజాతి వివరాలను కేంద్ర ప్రభుత్వం తన అధికార రాజపత్రంలో ప్రచురిస్తుంది. వంగడాలను రిజిస్ట్రేషన్ చేయుటకు ఉండవలసిన లక్షణాలు సెక్షన్ 15(1) ప్రకారము, క్రొత్తగా రూపొందించబడు రకాలకు ఉండవలసిన లక్షణాలు (NDUS).

| | |
|---|---|
| NOVELTY | : నూతనమైన / అసాధారణమైన లేక క్రొత్త దనము కలిగి ఉండుట. |
| DISTINCTNESS | : ప్రత్యేకమైన / స్పష్టమైన / విశిష్టమైన లక్షణం వుండుట |
| UNIFORMITY | : ఏకరీతిగా ఉండుట లేదా సమరూపతక కలిగి ఉండుట |
| STABILITY | : స్థిరత్వము కలిగి ఉండుట. |

వివిధ పంటలలో డస్ (DUS) పరీక్షలను నిర్వహించుటకు ప్రాధికార సంస్థ వివిధ రాష్ట్రాలలో డస్ పరీక్షా కేంద్రాలను గుర్తించింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా ప్రాధికారిక సంస్థ నమోదు చేసుకొనదలచిన రకములకు డస్ విధి విధానాలను అనుగుణంగా పరీక్షించడం జరుగుతుంది. సెక్షన్ 17(1) ప్రకారము కొత్తగా రూపొందించిన వంగడాలకు ఒక స్పష్టమైన పేరు పెట్టాలి. ప్రభుత్వం ఇప్పటివరకు నమోదు చేసిన పంటల (102) వివరాలతో కూడిన పట్టికను మరియు రిజిస్ట్రేషన్ ఫారాలను (నమోదు పత్రాలు) ఆంగ్లములో జతపరుచడంమైనది

## పరిరక్షణ కాలము

అధ్యాయం సెక్షన్ 26(6) ప్రకారము, చెట్టు మరియు తీగ జాతి రకాలను 18 సంవత్సరముల వరకు మరియు ఇతర పంటలను 15 సంవత్సరముల వరకు పరిరక్షించుకొనవచ్చును. దీని వలన 15-18 సంవత్సరాల వరకు అయా వంగడాలను వాణిజ్యపరంగా వాడుకునే హక్కు ఉంటుంది. రిజిస్ట్రేషన్ చట్టము ప్రకారము పుస్తకములో వ్రాసుకొనబడిన ప్రమాణ మరియు యోగ్యతా పత్రిక (Certificate of Registration) సాధికారత, తీగలకు మరియు చెట్లకు 9 సంవత్సరములు మరియు ఇతర పంటలకు 6 సంవత్సరములు కలిగి ఉండును. ఆ గడువును తరువాత తిరిగి పునరుద్ధరించవలసిన అవసరము ఉంటుంది. రైతులు, రైతు సమూహాలు తయారు చేసిన విత్తనాలను ఇతర రైతులు, రైతు సమూహాలు తినడానికి, పండించడానికి వాడుకోవచ్చు. కాని అమ్మకూడదు. రైతులు, రైతు సమూహాలు తయారుచేసిన విత్తనాలను పంట వంగడాల పరిరక్షణ రైతు హక్కుల చట్టం 2001 క్రింద రిజిస్ట్రేషన్ చేసినపుడు ఆ విత్తనాలు ఇతర రైతులు, రైతు సమూహాలు అమ్మినపుడు విత్తనం యజమానులకు రాజత్వము (Royalty) ఇప్పించబడును. రిజిస్ట్రేషన్ చేయడం కొరకు సంబంధిత దరఖాస్తులను పూర్తిచేసి వాటితో పాటుగా PPV&FRA వారి నిబందనలు ప్రకారం సరియైన మోతాదులో విత్తనం, వాటి ప్రత్యేక లక్షణాలను తెలియబరుస్తూ పంపించాలి.

## రిజిస్ట్రేషన్ రుసుము వివరాలు

| వ.సం. | రకం | వివరం | రుసుము (రూ.) |
|---|---|---|---|
| 1 | వాడుకలో వున్న రకానికి (సెక్షన్ 5 విత్తన చట్టం 1966 క్రింద ప్రకటించిన వాటికి) | | 2000 |
| 2 | కొత్త రకాలు, అవసరార్ధం తయారు చేయబడిన ప్రత్యేక రకాలు | వ్యక్తిగతం<br>విద్యా సంబంద సంస్థలు<br>వాణిజ్య సంబంద సంస్థలు | 7000<br>10000<br>50000 |
| 3 | వాడుక లోని రకాలు (సాధారణ అవగాహన వున్న రకాలు VCKs) | వ్యక్తిగతం<br>విద్యా సంబంద సంస్థలు<br>వాణిజ్య సంబంద సంస్థలు | 7000<br>10000<br>50000 |
| 4 | రైతు రకం | ఎలాంటి రుసుకు చెల్లించనవసరం లేదు | |

## రిజిస్ట్రేషన్ కొనసాగించడానికి సాలీన చెల్లించవలసిన రుసుము వివరాలు

| వ.సం. | రకం | రుసుము (రూ.) |
|---|---|---|
| 1 | వాడుకలో వున్న రకానికి (సెక్షన్ 5 విత్తన చట్టం 1966 క్రింద ప్రకటించిన వాటికి) | రూ. 2000/- |
| 2 | కొత్త రకాలు, అవసరార్థం తయారు చేయబడిన ప్రత్యేక రకాలు | రూ. 2000/ + ముందు సంవత్సరం విత్తనం అమ్మకం ధరలో 0.2% + ముందు సంవత్సరం విత్తనం అమ్మిన రాయల్టీలో 1% |
| 3 | వాడుక లోని రకాలు (సాధారణ అవగాహన వున్న రకాలు VCKs) | రూ. 2000/ + ముందు సంవత్సరం విత్తనం అమ్మకం ధరలో 0.2% + ముందు సంవత్సరం విత్తనం అమ్మిన రాయల్టీలో 1% |
| 4 | రైతు రకం | రూ.10/- |

## పంట వంగడాల భద్రత అత్యున్నత ట్రిబ్యునల్

ఈ చట్టం క్రింద కేంద్ర ప్రభుత్వము పంట వంగడాల భద్రత అత్యున్నత ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. క్రొత్త వంగడాల రిజిస్ట్రేషన్, ఆ తరువాత చట్టపరమైన సమస్యలు ఏమైన ఉత్పన్నమైతే ఈ ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకొని పరిష్కరించుకొవచ్చు. ఈ ట్రిబ్యునల్ ఒక సంవత్సరంలోపు సమస్యని పరిష్కరిస్తుంది. ఈ తీర్పును హైకోర్టులో ఎదుర్కొనవచ్చు.

## రిజిస్ట్రేషన్ కొరకు అనుమతించిన పంటలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | వరి | 35 | వెల్లుల్లి | 69 | పుచ్చకాయ |
| 2 | గోధుమ | 36 | గులాబి | 70 | ట్యూబరోస్ |
| 3 | మొక్కజొన్న | 37 | చామంతి | 71 | బొప్పాయి |
| 4 | జొన్న | 38 | మామిడి | 72 | కెన్నా |
| 5 | సజ్జ | 39 | ఇసబ్ గోల్ | 73 | గ్లాడియోలస్ |
| 6 | శనగ | 40 | పుదీన | 74 | చైనాయాస్టర్ |
| 7 | పెసర | 41 | పెరివింకిల్ | 75 | జపనీస్ ప్లమ్ |
| 8 | మినుము | 42 | బ్రహ్మి | 76 | టీ (సైనెన్సిస్) |
| 9 | బఠాణి | 43 | కొబ్బరి | 77 | టీ (అస్సామికా) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 10 | చిక్కుడు | 44 | దానిమ్మ | 78 | టీ (అస్సామికా లాసియా) |
| 11 | లెంటిల్ | 45 | కాకర | 79 | బత్తాయి (ఆసిడ్) |
| 12 | కంది | 46 | సొర | 80 | స్వీట్ ఆరెంజ్ |
| 13 | ఆవాలు | 47 | దోస | 81 | కాగితం పూలు |
| 14 | రై | 48 | గుమ్మడి | 82 | అరటి పండు |
| 15 | తోరియా | 49 | ఉల్లిగడ్డ | 83 | ఆర్కిడ్ (ఆన్సిడియమ్) |
| 16 | గోబీసరసొం | 50 | బార్లీ | 84 | డమస్క్ గులాబి |
| 17 | వేరుశనగ | 51 | ధనియాలు | 85 | ప్రత్తి (ఆర్బోరియం) |
| 18 | సోయచిక్కుడు | 52 | మెంతులు | 86 | ప్రత్తి (హెర్బేసియం) |
| 19 | ప్రొద్దుతిరుగుడు | 53 | బాదాం | 87 | ప్రత్తి (హిర్సూటం) |
| 20 | కుసుమ | 54 | ఆపిల్ | 88 | ప్రత్తి (బార్బడెన్స్) |
| 21 | ఆముదం | 55 | పియర్ | 89 | జనప (సానిటొరియస్) |
| 22 | నువ్వులు | 56 | అప్రికాట్ | 90 | జనప (కాప్సులారిస్) |
| 23 | లిన్ సీడ్ | 57 | చెర్రి పండు | 91 | గోధుమ (డురమ్) |
| 24 | చెఱకు | 58 | అక్రోటుకాయి | 92 | గోధుమ (ద్వై కోకం) |
| 25 | మిరియాలు | 59 | ద్రాక్ష | 93 | ఇతర ట్రిటికమ్ రకాలు |
| 26 | యాలకలు | 60 | రేగు | 94 | ఆర్కిడ్స్ (వండా) |
| 27 | పసుపు | 61 | కూరమిరప | 95 | ఆర్కిడ్స్ (డెన్డ్రోబియం) |
| 28 | అల్లం | 62 | మల్లె | 96 | ఆర్కిడ్స్ (సింబిడియం) |
| 29 | టమాట | 63 | రాగి | 97 | ఆర్కిడ్స్ (కెటేలియా లిండీల్) |
| 30 | వంగ | 64 | కొర్ర | 98 | ఆర్కిడ్స్ (ఫెలానాప్సిస్ బ్లూమ్) |
| 31 | బెండ | 65 | పీచ్ | 99 | నీలగిరి (కమల్డ్యూలేన్సిస్) |
| 32 | కాలీఫ్లవర్ | 66 | స్ట్రాబెరీ | 100 | నీలగిరి (టేరిటి కార్నిస్) |
| 33 | క్యాబేజీ | 67 | మల్లె | 101 | మాండరిన్ |
| 34 | ఆలుగడ్డ | 68 | ఖర్బుజ | 102 | కెలెక్స్ |

**APPLICATION FOR REGISTRATION OF FARMERS' VARIETY UNDER PROTECTION OF PLANT VARIETY AND FARMERS' RIGHTS ACT, 2001.**

[See Proviso to sub-section (1) of section 18]

(Instruction to applicant: Wherever a box item appears against queries, please tick the relevant box and provide legibly written/typed response in other queries.)

1. Identity of the Applicant(s):

FARMER ☐

COMMUNITY OF FARMERS ☐

GROUP OF FARMERS ☐

**Note**: Application for farmers' variety by farmers or community of farmers or group of farmers as contained in the Protection of Plant Varieties and Farmers' Rights Act, 2001 shall be submitted only with an endorsement in Annexure 1 either by the concerned Panchayat Biodiversity Management Committee, or District Agricultural Officer, or Director of Research of concerned State Agricultural University or District Tribal Development Officer.

2. Name(s) of Applicant(s)
[Insert additional rows, if required]
a. Serial Number.
b. Name
c. Complete Address6
d. Nationality

2A. Principal place of business or domicile of the applicant:

____________________________________________________

____________________________________________________

____________________________________________________

3. Name and Address of the Person to whom Correspondence related to this application is to be sent: (Attach authorisation in Form-PV-1, if required)

Name _______________________________________

Address _______________________________________

_______________________________________

Pin _______________________________________

Telephone: _______________________________________

Fax: _______________________________________

E-mail: _______________________________________

4. General Information of the Variety:
a. Common name of the Crop: _______________________________________
b. Botanical name: _______________________________________

c. Family: ________________________________________
d. Denomination (in block letters): ________________________________________
**Note**: Botanical names mean the scientific name approved by the International Code for Nomenclature of Cultivated Plants, 2004.

5.(a.) Classification of the Candidate Variety:

TYPICAL VARIETY
OTHER (SPECIFY)
**Note**: Typical variety means a variety, which is not a hybrid or an essentially derived variety and normally propagated by using propagules saved from previous crop production cycles (Example: pure lines including parental lines/composite varieties or vegetative propagated varieties).

6. Names and Addresses of farmer(s) who has/have bred the Candidate Variety:
Name: ________________________________________
Address: ________________________________________
________________________________________
Telephone: ________________________________________
Fax: ________________________________________
E-mail: ________________________________________
Nationality: ________________________________________

**Note**: In case of more than one breeder, mention all names as (ii), (iii) and so on in the above format. If required insert extra page. In the case the variety is evolved and conserved `by group or community of farmers', it shall be endorsed in Annexure I.

7. Has the candidate variety been commercialised or otherwise exploited?
Yes No

If yes, please indicate the following:
Date of the first sale of the variety: ___________________________________
Country (ies) where Protection is made (if applicable)
___________________________________
Variation in important trait with Respect to first filing: (attach sheet)
Denomination used ___________________________________
Trademark used, if any: ___________________________________

I/we__________ hereby declare that the genetic material or parental material acquired for breeding, evolving or developing the variety has been lawfully acquired.

(Signature of the Applicant)

Following are the attachments (duly signed/seal) submitted along with of the

application (note that wherever signature is affixed in the application or attachments, all such signatures shall be in the original):
(a) complete application ;
(b) endorsement in Annexure 1 in the case of farmers' variety (vide column 1, if applicable);
(c) document of authorisation in Form PV-1 (if applicable) ;

## ANNEXURE 1

Endorsement of application for registration of farmers' variety under Protection of Plant
Varieties and Farmers' Rights Act, 2001

1. Name(s) of applicant farmer/ Group of farmers/Community of farmers

| Serial Number | Name with surname/Name of Group/ Name of Community | Permanent Address |
|---|---|---|
| | | |
| | | |
| | | |

2. Denomination of the variety: ___________________________________

3a. (Applicable to individual farmer applicant)

I hereby declare that I have been a permanent cultivator since last many years in the …………………….village falling under the …………………… local body/Panchayat in the ….………………….. District of ……………………….. State and that I and my family are the initial and exclusive developers and conservers of the candidate variety denominated as. ………………………., under the kind………………………………… (Common name of crop) to the botanical species …………………………………

3b. (Applicable to group/community of farmers applicant)

We hereby declare that we have been the permanent cultivators since last many years in the…………………… village(s) falling under the ………………… local body/ Panchayat(s) in the ……………………District(s) of. ……………………………State(s) and that we are the initial and exclusive developers and continuous conservers of the candidate variety denominated as …………………...under the kind ……………………… (Common name of crop) belonging to the botanical species………………………………………. We on behalf of our group/community hereby authorise……………………… s/o………………… (Name), who is a member of our group/community and permanent resident of …………………………………… (Complete postal address) to do the needful and be the signatory on our behalf for the limited purpose of securing registration of the candidate variety in our favour under Protection of Plant Varieties & Farmers' Rights Act, 2001.

Dated…………………
Place…………………

Signature and Name of the Farmer or
Authorised person of Group/Community
(To be signed before the endorsing official)

It is hereby certified that the above said candidate variety is bred / developed and continuously conserved and cultivated only by the applicant farmer / group of farmers / community of farmers who is / are permanent residents of above said village(s) and I am fully conversant with the applicant farmer / group or community of farmers and that the candidate variety is due to their efforts (strike out unwanted words given as options).

Signature ____________________________
Name____________________________

Date…………
Place………..

(Chairperson / Secretary of the Concerned
Panchayat, Biodiversity Management
Committee OR Concerned District
Agricultural Officer OR Director of
Research/Director of Extension of concerned State Agricultural
Universities OR Concerned District Tribal
Development Office /Zonal Project Director (ICAR).
(With Official Rubber Stamp)"

**Published by**

**Dr. M. Sheshu Madhav**
Director, ICAR-NIRCA, Rajahmundry

**Dr. Shaik. N. Meera**
Director, ICAR-ATARI, Zone-X, Hyderabad

**Edited by**

**Dr. G. Prasad Babu,** Sr. Scientist & Head
**Dr. I.Venkatesh, SMS (PP)**
**Dr. J. Jyothi, SMS (CP)**
**Er. Vivek Kamat, SMS (Ag. Eng.)**
**Mr. Mayank, SMS (Horti.)**
**Dr.Sriranga KR, SMS (Vet.)**
**Dr. B.Neeharika (Home Sci.)**

**మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన చిరునామా**

**పంట వంగడాల పరిరక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ**

**Protection of Plant Varieties and Farmers Rights Authority**

**ఎస్-2, ఎ బ్లాక్, ఎన్.ఎ.ఎస్.సి కాంప్లెక్స్,**

**దేవ్ ప్రకాష్ శాస్త్రి మార్గ్, న్యూఢిల్లీ-110012**

**ఫోన్ నెం: 011-25843315, 25840777, 25843808, ఫ్యాక్స్: 011-25840478**

**పంట వంగడాల పరిరక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థ వారి ఆర్థిక సహాయంతో**